కథ



పార్కులో పిట్టలు సంధ్యారాగాలు ఆలపిస్తు న్నాయి. చెట్లు వాటికి స్వాగతం పలుకుతున్నాయి.

ఉత్తరం వైపు గేటులోంచి కామేశం, తూర్పు వైపు గేటులోంచి రామేశం పార్కులోపలికి వచ్చారు. వాళ్లకి ప్రవేశద్వారాలు అవే.

వాళ్లు ఎప్పుడూ కూర్చునే సిమెంటు కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. సాధారణంగా ఎప్పుడూ వాళ్లు ఒకే సమయంలో వస్తారు.

అక్కడే కూర్చుంటారు. ఇప్పుడు కూడా అక్కడే కూర్చున్నారు.

కొద్దిక్షణాలు సేదదీరి, కాలక్షేపం కబుర్లు ప్రారంభించారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదికూడా పేరుపేరునా... ఇది దాదాపు నిత్యకార్యక్రమం.

ఇక లోకాభిరామాయణం ప్రారంభం.

# జీవంతు శరదాంశతం

కాటూరు రాఘవేంద్రబాబు

కార్గిల్ యుద్ధం.

యుద్ధవీరుల సాహసాలు (కామేశం, రామేశం మిలట్రీలో కొన్నాళ్లు పనిచేశారు) క్షతగాత్రుల పరిస్థితి... దేశప్రజల స్పందన... సీటీబీటీ... అమెరికా పోలీసుతత్వం... రష్యా మేకపోతు గాంభీర్యం... అంతర్యుద్ధాలు... పాకిస్తాన్‌లో మళ్లీ పడగ విప్పిన మిలట్రీ ప్రభుత్వం.

ఇలా వార్తావిశేషసంక్రమణం తర్వాత, వ్యక్తిగతవిషయాల్లోకి వస్తారు. ఇద్దరికీ అరవై ఏళ్లు దాటాయి.

అందుకు తగిన రూపఅనారోగ్యవిశేషాలున్నాయి.

కాస్సేపు అనారోగ్యం గురించి, మరి కాస్సేపు ఇంట్లోవారి అనాదరణ గురించి చెప్పుకుంటారు.

ఈ మధ్య సంజీవిగారని రిటైరయిన తెలుగు పండితుడు వారికి పార్కులో పరిచయం అయ్యాడు.

తెలుగుదనం మూర్తీభవించిన రూపం, చక్కటి ముఖవర్చస్సు, చెరగని చిరునవ్వు, నొసట చిన్నబొట్టు, అనర్గళంగా ఆధ్యాత్మికవిశేషాలు వినిపించగల పాండిత్యం. రామేశం, కామేశం బాల్యమిత్రులని తెలుసుకుని సంతోషించాడు. ముగ్గురి మధ్యమైత్రి పెరిగింది.

సంజీవి సంధ్యావందనం, అనుష్ఠానం పూర్తి చేసుకుని పార్కుకి కాస్త ఆలస్యంగా వస్తాడు. అప్పటికి వీళ్లిద్దరి కబుర్ల రొటీను పూర్తవుతుంది.

ఈ రోజు సంజీవి రావటం ఎందుకో ఆలస్యమైంది. ఇద్దరూ పదే పదే అనుకున్నారు 'ఆలస్యమైందేమిటా' అని.

చీకటిపడింది. లైట్లు వెలిగాయి. సంజీవి రాలేదు.

ఇద్దరిలో ఆందోళన పెరిగింది. ఎందుకు రాలేదు. ఏమైనా జరగరానిది జరిగిందా?

గాంధీనగరంలో ఉంటున్నామని చెప్పిన గుర్తు. ఇల్లు ఎలా తెలుస్తుంది? ఎవర్నడగాలి?

"ఏం చేద్దాం?" అనడిగాడు కామేశం.

"నువ్వే చెప్పు" అన్నాడు రామేశం.

"ఓ మాటు గాంధీనగరం నాలుగు బజార్లూ తిరిగి ఇల్లు కనుక్కనే ప్రయత్నం చేద్దాం."

"సరే పద.."

ఇద్దరూ గాంధీనగరం వైపు వెళ్లారు. వీధి వీధి తిరిగారు. కనుపించిన వాళ్లనెల్లా అడిగారు. కొందరు ఆ ఇల్లనీ, మరి కొందరు ఈ ఇల్లనీ తిప్పించారు. తెలియనివాళ్లు తెలియదని చెప్పారు. తోచింది చెప్పి, అసలే విసిగిఉన్న అన్వేషకుడిని మరింత హింస పెడతారు.

రామేశం, కామేశం అలసిపోయారు. విసిగిపోయారు.

"ఇక లాభం లేదు. ఇంటికి వెళ్లిపోదాం" అన్నాడు రామేశం.

"అక్కడేదో షామియానా ఉంది చూడు" దూరంగా చూస్తూ అన్నాడు కామేశం.

"ఎక్కడా?" అని అటూ ఇటూ చూశాడు రామేశం.

నిజమే! వీధి చివరగా షామియానా. కొందరు మనుషులు కనిపించారు. మనసులో ఏదో అనుమానం మెదిలి "చూద్దామా?" అన్నాడు రామేశం. "ఇదే లాస్టు! చూద్దాం పద" అని ముందుకి నడిచాడు కామేశం.

సమీపిస్తున్నకొద్దీ స్పష్టంగా బల్లమీద పడుకోబెట్టిన శవం, చెల్లాచెదరుగా పూలరేకులు, విచారగ్రస్తమైన మొహాలు, ఒకరిద్దరి ఏడుపులు వాతావరణం తెలుస్తూనే ఉంది.

శవం మొహంమీద గుడ్డకప్పి ఉంది.

అక్కడ నిలబడి ఉన్న వారిలో ఒకర్ని అడిగాడు కామేశం.

"ఎవరండీ పోయినవారు?"

"సంజీవశాస్త్రిగారు."

"అంటే..."

"తెలుగు మాస్టారు.. ఈ మధ్యే రిటైరు అయ్యారు.."

ఇద్దరూ మ్రాన్పడిపోయారు.

"ఎలా పోయారు?" అతి కష్టంమీద అడిగాడు రామేశం.

"కిడ్నీ ఫెయిలయింది."

"ఎందుకలా జరిగింది?"

"ఆయనకి ఉన్నది ఒకే కిడ్నీ! ఒక కిడ్నీ దానం చేశారు. ఉన్న కిడ్నీ పాడయింది. చివరికిలా"

"ఒక్కసారి ఆయన మొహం చూడొచ్చా?" కామేశం కన్నీరు ఆపుకుంటూ అడిగాడు.

"చూడండి" అతను మొహం మీద గుడ్డ తొలిగించాడు.

అవును!

ఆయనే. నిద్రపోతున్నట్లు చిరునవ్వును అలా శరీరానికీ, ముఖసీమకీ అలంకారంగా వదిలి వెళ్ళిపోయారు.

ఎన్ని వేదాంతవిషయాలు చెప్పేవాడు.

ఎంత సూక్ష్మంగా, స్పష్టంగా, కరతలామలకంగా విశదీకరించేవాడు. స్వల్పపరిచయంలోనే సన్నిహితుడైనాడు.

నిన్న ఉన్నాడు. ఇవ్వాళ లేడు.

జీవితం ఇంతేనా?

జీవితనాటకానికి మరణం ఆఖరి అంకం కాకతప్పదు కాబోలు.

చైతన్యానికి తెర దింపే మృత్యువేనా జీవిత నాటకప్రయోక్త?

ప్రతిక్షణం మృత్యుసత్యాన్ని గుర్తుంచుకుంటూ 'నిత్యం సన్నిహితో మృత్యుః' గనక జీవించి ఉండగానే మంచి పనులు చేయాలి. అలా చేయలేకపోయినా కనీసం చెడ్డపనులు

## అక్కను మించిన తెలివి!

మొదట్లో 'కుఛ్ కుఛ్ హోతా హై'లో రాణీముఖర్జీ చేసిన పాత్రకు ట్వింకిల్‌ఖన్నాను అడిగారట. రెండో హీరోయిన్ పాత్ర కదా, పైగా ఏమంత ప్రాధాన్యం లేనిది కనుక నే చెయ్యను పొమ్మందట ట్వింకిల్. అటుపైన రాణికెంత పేరొచ్చిందో చూశాక లోలోపలే కుమిలిపోయిందట. కానీ టీనా చెల్లెలు రింకీ మాత్రం తెలివిగలది. ఆమె 'జిస్ దేశ్ మేం గంగా రెహతా హై'లో రెండో హీరోయిన్ పాత్ర చేసింది. సోనాలీబెంద్రే అసలు హీరోయిన్ అయినా రింకీకి బాగా పేరొచ్చింది. 'దాగ్-ద ఫైర్' చిత్రాన్ని కూడా, అందులో ఒక బాబుకు తల్లిగా చేయాల్సివచ్చిందని టీనా చేయనందిట. మహిమకు ఆ చిత్రంతో బాగా కీర్తి వచ్చాక టీనా చింతిస్తూ కూర్చుందట. రింకీ అలాంటి పని చేయక 'ముఝే కుఛ్ కహానా హై'లో హీరో తుషార్‌కపూర్ చెల్లెలుగా చేసి మార్కులు కొట్టేసింది. కనుక చెల్లెళ్లను చూసి అక్కలుకూడా చాలా నేర్చుకోవలసివుంది! పాపం, టీనా ఇప్పటికైనా మేలుకుని మంచి పాత్రలు చిన్నవైనా చేస్తే బాగుంటుంది!

ఎస్.



చేయరాదు.

మాస్టారూ!

ఇప్పుడివన్నీ ఎవరు చెబుతారు?

జీవితం ఏమిటో, ఎలా బ్రతకాలో, ఎలా బ్రతక్కూడదో, ఏది మంచో, ఏది చెడో, సనాతన సంప్రదాయాలేమిటో దేవుడికన్నా మించిన సోషలిస్టూ కమ్యూనిస్టు లేడని చెప్పి ఎవరు నవ్విస్తారు!?

చెడ్డవాడి మీద, మంచివాడి మీద ఎండ, వెన్నెల, గాలి, ప్రకృతి ఎలాంటి తేడా చూపవని వివరించి మీ వాదాన్ని రుజువు చేసుకున్న మేధావి మీరు.

రామేశం, కామేశం అక్కడ కూర్చుని మనసులో సంజీవికి స్మృతినీరాజనాలు ఇవ్వసాగారు.

ఎవరెవరో వస్తున్నారు. సంజీవశాస్త్రిగారి మంచితనం, గొప్పదనం గురించి చెబుతున్నారు. మౌనంగా కూర్చుని అంతా గమనిస్తున్నారు ఇద్దరు మిత్రులు.

ఇంతలో ఎవరో వచ్చి 'టీ'లు ఇచ్చారు. బలవంతంమీద తీసుకున్నారు.

"మీరు ఎవరు సార్?"

"సంజీవిగారి స్నేహితులం"

"నేను వారి అబ్బాయిని. కామేశం, రామేశం గార్లంటే మీరేనా?"

ఆశ్చర్యంగా చూశారు.

"అవును. మేమే!"

"మీ ఇద్దరికీ కొన్ని పుస్తకాలు ఇమ్మన్నారు" అని లోపలికి వెళ్లి రెండు సెట్ల పుస్తకాలు తెచ్చాడు. ఇద్దరికీ ఇచ్చాడు.

తెరిచి చూశారు.

ఆయన రాసిన పుస్తకాలే!

ముత్యాల సరాల్లాంటి అక్షరాలతో వాటి మీద ఇద్దరి పేర్లూ రాసి ఉన్నాయి.

"శుభాకాంక్షలతో శ్రీ కామేశం గారికి, మిత్రుడు సంజీవి."

అలాగే రామేశం పుస్తకాల మీద కూడా రాసి ఉంది.

కన్నీళ్లు ఆగలేదు.

గుండెలకు హత్తుకున్నారు.

"బాబూ! అలాంటి మహానుభావుడ్ని తండ్రిగా పొందగలిగిన మీరు అదృష్టవంతులు."

అతను కళ్లు తుడుచుకుంటూ "అవునండీ" అన్నాడు.

"మీరెంతమంది సోదరులు?"

"ఒక్కడ్నే."

"ఏం చేస్తున్నారు?"

"తెలుగు లెక్చరర్ని. వేదాలమీద రీసెర్చి చేస్తున్నాను."

"తండ్రికి తగిన పుత్రుడు."

అంతలో ఎవరో పిలిస్తే "క్షమించండి" అని అటు వెళ్లాడు. "మనం ఇక్కడే ఉండిపోయాం. ఇంటికి ఫోను చెయ్యకపోతే కంగారు పడతారేమో?"

"నిజమే! అక్కడ ఎస్.టి.డి. బూత్ ఉంది. చేద్దాం పద."

ఇద్దరూ వెళ్లి ఇళ్లకి ఫోను చేసి విషయం చెప్పి, ఆలస్యంగా వస్తామని చెప్పారు.

తిరిగి వస్తూ మనసులో పీడిస్తున్న విషయం చర్చించుకోసాగారు.

"కిడ్నీ దానం చేశాడంటున్నారు. ఎందుకలా చేశారో?"

"ఒకవేళ కొడుకు చదువుకి డబ్బు కావాల్సి వచ్చిందేమో. కిడ్నీ ఇస్తే లక్ష దాకా ఇస్తారటగా" కామేశం.

"కొడుకు చదువుకి అయి ఉండదు."

"కూతురి పెళ్లి కోసమేమో. ఆయన శవం దగ్గర కూతురులా ఉన్న అమ్మాయిని చూశావుగా!"

"అది కూడా కాకపోవచ్చు."

"ఇంకా ఏమై ఉంటుందంటావ్?"

"అదే ఆలోచిస్తున్నాను. సంజీవి ఉన్నతాదర్శాలు గలవాడు. మానవత్వం మూర్తీభవించినవాడు. 'పరోపకారార్థ మిదం శరీరం' అన్నట్లు ఎవరికో నూరేళ్ల జీవితాన్ని అంకితం చేశాడంటే.. అలా సహాయం పొందిన వ్యక్తికి తగిన అర్హత ఉండి తీరాలి."

"నిజమేరా. మనతో అనేవాడు-శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్ అని. ఏదో గొప్ప ఆలోచనతోనే ఈ త్యాగం చేసి ఉండాలి."

"ఇంతకీ కిడ్నీదానం పొందిన వ్యక్తి ఎవరో?"

వీళ్లు మాట్లాడుకుంటుండగానే పక్కనుండీ వేగంగా మిలట్రీ జీపు వెళ్లింది. ఇద్దరూ షామియానా దగ్గరికి వెళ్ళేసరికి జీపులోనుంచి దిగిన మిలటరీ కమాండరు ఒకాయన టోపీ చంకలో పెట్టుకని, భక్తిగౌరవాలతో శవానికి శాల్యూట్ చేశాడు.

కొద్దిక్షణాలు తలవంచుకుని మౌనంగా ఉండి, బాధనిండిన మొహంతో వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. అతని చుట్టూ సంజీవి కుటుంబసభ్యులు చేరారు. ఎలా పోయిందీ వివరిస్తున్నారు.

ఆ దృశ్యాన్ని కొద్ది నిముషాలు చూశాక "ఎవరై ఉంటాడురా అతను?" అన్నాడు కామేశం.

"ఎక్కడో చూసినట్లుంది. ఆఁ ఇతను ఆర్మీ మేజరు.. కార్గిల్ యుద్ధంలో ఏదో పతకం ఇచ్చినట్లు పేపర్లో ఫోటో వేశారు. పేరు గుర్తు రావటం లేదు."

"వీళ్ల చుట్టమేమో?"

"ఏమో!" అంతలో అటుగా వచ్చిన సంజీవి కొడుకుని దగ్గరికి పిలిచి మేజరు గురించి అడిగాడు కామేశం.

"ఆయన మా నాన్నగారి శిష్యుడు. పేరు ప్రభుదాసు. మా ఇంట్లో భోజనం పెట్టి నాన్నగారు చదువు చెప్పారు. ఆర్మీలో ఆఫీసరు అయ్యాక ఒక యుద్ధంలో గాయాలవల్ల ఇన్‌ఫెక్షన్ అయి కిడ్నీస్ పాడైపోతే నాన్నగారు తన కిడ్నీ దానం చేశారు. ఆ తర్వాత కార్గిల్ యుద్ధంలో కూడా పాల్గొన్నాడు."

మాట్లాడుతుండగానే ఎవరో పిలిచారు. సంజీవి కొడుకు "క్షమించండి" అంటూ అటు వెళ్ళాడు.

మిత్రులిద్దరూ మొహాలు చూసుకున్నారు. సంజీవి శవానికి చేతులు జోడించి నమస్కరించి వినమ్రంగా తలలు దించుకున్నారు. ■

